క్లుప్తంగా

సాయినాథునికి విశేష పూజలు



ప్రత్యేకాలంకరణలో బాబా

పొదలకూరు : పట్టణంలోని శిరిడీ సాయిబాబా మందిరంలో అర్చకులు గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అష్టోత్తర, సహస్రనామ పూజలు, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాశ్వత ఉభయకర్తల గోత్ర నామాలతో పూజలు, సాయంత్రం మందిరంలో భజనలు, రాత్రి పల్లకిసేవ గావించారు. శేజ్‌హారతితో పూజా కార్యక్రమాలు ముగిశాయి.

పిడూరురోడ్డు వద్ద..



పూజలందుకుంటున్న సాయినాథుడు

మనుబోలు : మండల కేంద్రంలోని పిడూరు రోడ్డు వద్ద ఉన్న సాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు జరిగాయి. అర్చకుడు శ్రీనివాసులు సాయినాథునికి అభిషేకాలు నిర్వహించి సాంప్రదాయబద్ధంగా పూజలు జరిపించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై సాయినాథుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. గురించర్ల పద్మావతమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

లక్ష దీపోత్సవానికి భూమిపూజ



నెల్లూరు(బృందావనం): నగరంలోని వీఆర్సీ మైదానంలో డిసెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్తీకమాస లక్ష దీపోత్సవ ఏర్పాట్లకు సంబంధించి భూమి పూజను టీటీడీ న్యూఢిల్లీ స్థానిక సలహా మండలి బోర్డు చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్తీకమాస లక్ష దీపోత్సవ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు జగనన్నే రావాలి

- గ్రామాల్లో అట్టహాసంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

కొడవలూరు : కుల, మత, వర్గాలకు అతీతంగా సంక్షేమ పాలన కొనసాగాలంటే రాష్ట్రంలో మరలా జగనన్నే సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య తెలిపారు. మండలంలోని గౌతమ్‌నగర్‌లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన రూ.15.95 కోట్ల సంక్షేమం, అభివృద్ధి వివరాలను బోర్డుపై ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేవలం నవరత్నాలు మాత్రమే చెప్పిన సీఎం వైఎస్ జగన్ పేదల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని మరో 25 రకాల సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. ఎంపీపీ జి.జ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న సీఎం అయ్యాక వివిధ రకాల పథకాలందిస్తున్నారని, ఇవన్నీ కొనసాగాలంటే మళ్లీ ఆయనే సీఎం కావాలన్నారు. అందుకు వలంటీర్‌లు, గృహ సారథులు తమవంతు కృషి చేయాలని కోరారు. తొలుత గ్రామ కూడలిలో పార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సునీల్ కుమార్, ఈఓపీఆర్డీ డేవిడ్, పార్టీ నేతలు ఎం.రంగారెడ్డి, ఎం.గిరిధర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాసులు, ఎల్లు జనార్దన్, బండి మోహన్, పంచాయతీ కార్యదర్శి షబ్బీర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

దంపూరులో..

విడవలూరు : మండలంలోని దంపూరు గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం స్థానిక సర్పంచ్ సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. తొలుత వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మల లక్ష్మయ్య, పార్టీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి కలిసి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని వలంటీర్లు, గృహసారథులు ప్రతి గడపకు వెళ్లి ఈ నాలుగున్నరేళ్ల కాలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి తెలియజేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ దశరథరామిరెడ్డి, వైస్ ఎంపీపీ ఆవుల శ్రీనివాసులు, పార్టీ నేతలు మురళీకృష్ణారెడ్డి, సంపూర్ణమ్మ, నారాయణ, శీనయ్య, శివరామిరెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చెల్లాయపాళెంలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని చెల్లాయపాళెం గ్రామ సచివాలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీహెచ్ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం నిర్వహిచారు. ముందుగా సంక్షేమ పథకాల బ్యానర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సతీష్‌రెడ్డి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇచ్చిన హామీలను 90 శాతానికి పైగా అమలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ వినోద్, సర్పంచ్ రజిని, కె.మురళి, మల్లి, కృష్ణయ్య, రాఘవ తదితరులు పాల్గొన్నారు.



కొడవలూరు : గౌతమ్‌నగర్‌లో సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన పార్టీ నేతలు



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : సంక్షేమ పథకాల బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు

సంక్షేమానికి పెద్దపీట

కోవూరు : రాష్ట్ర సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తారని డీసీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు సచివాలయం–5 పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో కొనసాగాలంటే ప్రజలు పూర్తి సహకారం అందించాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున వైఎస్ జగన్‌ను ఆశీర్వదిస్తే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, ఎంపీటీసీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ప్రసాద్, ఉప సర్పంచ్ మైనుద్దీన్, పార్టీ నేతలు భాస్కర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, శివాలయం చైర్మన్ సురేష్ పాల్గొన్నారు.



కోవూరు : మాట్లాడుతున్న నిరంజన్‌బాబురెడ్డి

నేడు పేదలకు అసైన్మెంట్ పట్టాల పంపిణీ

పొదలకూరు : పట్టణంలోని ద్వారకామయీ కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లాస్థాయిలో పేదలకు అసైన్మెంట్ భూముల పట్టాలను అందజేస్తున్నట్లు తహసీల్దార్ కె.వీరవసంతరావు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, జెడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ హరినారాయణ, జేసీ కూర్మనాథ్ హాజరవుతున్నట్లు తెలియజేశారు. లబ్ధిదారులంతా హాజరు కావాల్సిందిగా సూచించారు.

ఘన నివాళి



నివాళి అర్పిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు : మండలంలోని యర్రబల్లి గ్రామానికి చెందిన గ్యాస్ట్రో ఎంట్రాలజీ డాక్టర్ వరప్రసాద్ తల్లి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి డాక్టర్ తల్లికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతి గల కారణాలను అడిగి తెలుసుకుని సంతాపాన్ని ప్రకటించారు. మంత్రి వెంట సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, వెలికంటిపాళెం సర్పంచ్ వెంకటరమణయ్యనాయుడు, కృష్ణారెడ్డి, అంజయ్య, నరసింహారావు తదితరులు ఉన్నారు.

కులగణన సర్వేకు సహకరించాలి

కొడవలూరు : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 27వ తేదీ నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు కులగణన సర్వేను చేపడుతోందని, ఇందుకు అందరూ సహకరించాలని ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ జి.జ్యోతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కులం, కుటుంబ స్థితిగతులను ఈ సర్వే ద్వారా సమగ్రంగా నమోదు చేస్తారన్నారు. దీని వల్ల ఆర్థిక స్థితిగతులను బట్టి ప్రభుత్వ పథకాలందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం కుల గణనకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సర్వేలోనూ వలంటీర్‌లు కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు. అదేవిధంగా వచ్చే నెలలో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు జరుగనున్నాయన్నారు. ఈ పోటీలకు గ్రామాల్లో 15 సంవత్సరాలు నిండిన వారు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో పోటీలను మాత్రమే నిర్వహిస్తారని చెప్పారు. ఈ పోటీలపై ఆసక్తి ఉన్న వారు పేర్ల నమోదుకు సచివాలయాలకు వస్తే వారికి సూచనలు సలహాలందించాలని సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ మారంరెడ్డి సుజాతమ్మ, ఏఈలు ఎ.రమేష్, పి.సురేష్‌కుమార్, ఏఓ లక్ష్మి, ఏపీఎం రుక్మిణి, వైద్యాధికారులు జి.బాలచంద్రబాబు, లీలావతి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం

వైద్య శిబిరానికి విశేష స్పందన

ముత్తుకూరు : కృష్ణపట్నం గ్రామంలో అదాని కృష్ణపట్నం పోర్టు, అదాని ఫౌండేషన్, అపోలో ఫౌండేషన్, గ్రామ పంచాయతీ సంయుక్తంగా గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో డెర్మటాలజీ, గైనకాలజీ, డెంటల్, జనరల్ ఫిజీషియన్లకు సంబంధించి 189 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. సీఎస్సార్ హెడ్ రాజేష్‌రంజన్, వైద్య నిపుణులు గాయత్రి, సుహర్షన్, కళ్యాణ్, సురేష్, కార్తీక్, టి.రవీంద్ర వారి సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు.




రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

మూడో యూనిట్లో విద్యుదుత్పత్తి

ముత్తుకూరు : నేలటూరులోని శ్రీదామోదరం సంజీవయ్య ఏపీజెన్‌కో ప్రాజెక్టులో ఒక యూనిట్ నుంచి మాత్రమే విద్యుదుత్పత్తి జరుగుతోంది. ఇందులో భాగంగా మూడో యూనిట్లో 560 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతోంది. సాంకేతిక కారణాల వల్ల 1, 2వ యూనిట్లలో విద్యుదుత్పత్తి నిలిపివేసినట్లు ప్రాజెక్టు ఇంజినీర్లు వెల్లడించారు.

రావిఆకుపై నాగదేవత



పొదలకూరు : నాగుల చవితి పర్వదినం సందర్భంగా మండలంలోని నల్లపాళెం గ్రామానికి చెందిన ఉప్పు అమరావతి రావిఆకుపై నాగదేవత చిత్రాన్ని ఆవిష్కరించారు. చిత్రలేఖనంపై మక్కుతో వివిధ రకాల బొమ్మలను గీస్తున్నట్లు ఆమె తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

కొడవలూరు : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ సీహెచ్ మనెమ్మ తెలియజేశారు. మండలంలోని గండవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాలబాలికలకు ప్రత్యేక హక్కులుంటాయని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందన్నారు. ఇందులో చదువుకునే హక్కు ప్రధానమైందని తెలిపారు. ఆ వయస్సు వారంతా బడిలోనే ఉండాలని సూచించారు. బాలబాలికలపై అత్యాచారాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే 1098 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దేవరకొండ సుధాకర్, ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్యామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మనెమ్మ

కార్తీకమాస లక్ష దీపోత్సవానికి ఆహ్వానం



ఎంపీ వేమిరెడ్డి దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ చైర్మన్, ఈఓ



ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : జొన్నవాడలో వెలసిన మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారి ఆలయంలో ఈనెల 20న నిర్వహించనున్న కార్తీక మాస లక్ష దీపోత్సవానికి ఎంపీ వేమిరెడ్డి దంపతులను ఆలయ చైర్మన్ లక్ష్మీసుబ్రహ్మణ్యం నాయుడు, ఈఓ గిరికృష్ణ గురువారం ఆహ్వానించారు. నెల్లూరులోని ఎంపీ నివాసంలో కలిసి ఈ మేరకు ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం కామాక్షితాయి అమ్మవారి పట్టువస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించి పూజల్లో పాల్గొనాల్సిందిగా కోరారు.

వైభవంగా మండల పూజోత్సవాలు ప్రారంభం

నెల్లూరు(బృందావనం): వేదాయపాళెంలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో మండల పూజోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. కేరళ సంప్రదాయరీతిలో ధ్వజారోహణం, 18 మెట్ల పడి పూజను మంగళవాయిద్యాలు, అయ్యప్ప భక్తుల శరణుఘోషల నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం బిక్ష కార్యక్రమం నిర్వహించారు. మెట్ల పడిపూజకు పిడూరు కిషోర్‌రెడ్డి, శరణ్య దంపతులు, బిక్షకు కాటంరెడ్డి మహిధర్‌రెడ్డి ఉభయకర్తలుగా వ్యవహరించారు. స్వామి అయ్యప్ప సేవా సమాజం పాలక మండలి అధ్యక్ష, కార్యదర్శులు గూడల శేషగిరిరావు, కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, సభ్యులు కేజీ శంకర్, వేలూరు సునీల్‌కుమార్‌రెడ్డి, బొగ్గల మురళీ మోహన్‌రెడ్డి, ఆనం జయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



18 మెట్ల పడి పూజోత్సవం

మర్యాదపూర్వకంగా..

నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నగరంలోని వారి నివాసాల్లో నెల్లూరు ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన పేర్నాటి కోటేశ్వర్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డితో పాటు డైకాస్‌రోడ్డులోని నివాసంలో మంత్రి కాకాణిని, మాగుంటలే అవుట్‌లోని నివాసంలో ఎంపీ వేమిరెడ్డిని కలిసి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ఏఎంసీ వైస్‌చైర్మన్ ఒట్టూరు సుధాకర్‌తో పాటు కమిటీ సభ్యులు ఉన్నారు.



మంత్రి కాకాణికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పేర్నాటి

దౌర్జన్యంపై కేసు నమోదు

నెల్లూరు(క్రైమ్): స్థలం విషయమై ఓ వ్యక్తిపై దౌర్జన్యం చేసిన వారిపై వేదాయపాళెం పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. ఆదిత్యానగర్‌కు చెందిన కోటేశ్వరరావు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఆయన చెన్నైలో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తండ్రి కృష్ణయ్య పేరుపై ఎన్‌జీవో కాలనీలో స్థలం ఉంది. కృష్ణయ్య మరణాంతరం ఆయన పేరుపైనున్న స్థలాన్ని నెల్లూరు నగరం, రూరల్ ప్రాంతాలకు చెందిన నాని, రత్నం, సుస్మిత, శ్రీను, శ్రీధర్, గోపి, జావిద్ అహ్మద్, వేమయ్య తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించారు. ఇదేమని ప్రశ్నించిన కోటేశ్వరరావుపై దౌర్జన్యం చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

గ్రంథాలయ ఉద్యమకారుల కృషి మరువలేనిది

- జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజా

కొడవలూరు : గ్రంథాలయ ఉద్యమకారులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్సార్ రంగనాథన్, గాడిచర్ల సర్వోత్తమరావు, పాతూరి నాగభూషణంల కృషి మరువలేనిదని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజా కొనియాడారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కొడవలూరు గ్రంథాలయంలో విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను రాష్ట్ర పరిశీలకుడు పీఆర్ అహ్మద్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అహ్మద్‌ను కార్యదర్శి కుమార్‌రాజా సన్మానించి, మాట్లాడారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందుతుందని, తద్వారా భావితరాలు బాగుండాలని ఆ రోజుల్లోనే ఉద్యమకారులు భావించి గ్రంథాలయాల ఏర్పాటుకు బీజం వేశారని తెలిపారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠన చేయడం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కె.రాజేశ్వరి, పాఠకులు పాల్గొన్నారు.

యల్లాయపాళెంలో..

మండలంలోని యల్లాయపాళెం లైబ్రరీలో గ్రంథాలయ ఉద్యమకారులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్సార్ రంగనాథన్‌ల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ అధ్యక్షుడు ఏకొల్లు యుగంధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి గ్రంథాలయాల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పీవీ రాజేష్, లైబ్రేరియన్ జె.సురేంద్రరెడ్డి, పాఠకులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో ఉన్నత స్థానాలకు..

విడవలూరు : స్థానిక పీఆర్‌ఆర్–వీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నిర్వహించామని ప్రిన్సిపల్ బి.సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ఆవశ్యకత, అకడమిక్, కాంపిటీటివ్ విజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకుని సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్.మధు, ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా పుస్తక పఠనం చేయాలి

కోవూరు : విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి క్రమం తప్పకుండా పుస్తక పఠనం చేయాలని పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో గురువారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి స్వాతంత్ర్య సమరయోధులు ఎస్సార్ రంగనాథన్, అయ్యంకి వెంకటరామణయ్య చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో మహనీయులకు సంబంధించిన అనేక చరిత్ర పుస్తకాలు ఉన్నాయని, విద్యార్థులు వాటిని పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు ఆర్.సత్యనారాయణ, హెచ్‌ఎం కె.భారతి, ఉపాధ్యాయులు పద్మరేఖ, రజిత తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమ నేతలకు నివాళి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని బుచ్చిరెడ్డిపాళెం లైబ్రరీలో గ్రంథాలయ ఉద్యమ నేతలకు గురువారం ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అపస్మా జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ చరిత్రలో గ్రంథాలయ ఉద్యమనేతల కృషి మరువలేనివన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గ్రంథాలయ ఉద్యమ ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి మంజులత, ఉపాధ్యాయుడు సుధీర్, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

మనుబోలు : వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని మనుబోలు గ్రంథాలయాధికారి వాసిలి అరుణ్‌కుమార్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక లైబ్రరీలో గురువారం గ్రంథాలయ ఉద్యమకారులు డాక్టర్ ఎస్సార్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్యల చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వారి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. పుస్తక పఠనం ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



కొడవలూరు : యల్లాయపాళెంలో ఉద్యమకారుల చిత్రపటాలకు సన్మానం



కొడవలూరు : రాష్ట్ర పరిశీలకుడికి సన్మానం



కోవూరు గ్రంథాలయంలో..



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : గ్రంథాలయంలో..



మనుబోలు గ్రంథాలయంలో..



విడవలూరు : మాట్లాడుతున్న ప్రిన్సిపల్ బి.సుజాత